# వ్యక్తిగత మరియు కుటుంబ సమస్యలకు ఆత్మీయ సలహాలు

## సమస్యలలో ఉన్న వారికి నాతానువలె సహాయం చేయండి


ప్రస్తుతావసరాలకు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

**ప్రార్థన :** ప్రియమైన దేవా ప్రేమతో సత్యాన్ని మాట్లాడడానికి సహాయం చేయి. (ఎఫెసి 4:15)

**1. ఈ క్రింది సూచనలను పాటిస్తూ ఆత్మీయ సలహాల నివ్వడానికి సిద్ధపడండి.**

దిద్దుబాటు అవసరమైన వారికి బాధాకరమైన నిజం చెప్పడమే మీరు వారికి చేయగల ప్రేమ పూర్వక సహాయం. దావీదు దేవునితో తనకుగల సంబంధాన్ని సరిచేసుకోవాడానికి నాతాను ఎలా సహాయపడ్డాడో 2 సమూయేలు 11–12 అధ్యాయాలలో చూడండి.

1. ఒకవేళ సమస్య వ్యక్తిగతమైనదైతే దానిని వ్యక్తిగతంగానే సరిచేయండి, లేకపోతే చిన్న గుంపులో దానిని గూర్చి చర్చించి తగిన చర్యలు తీసుకోండి. దానివల్ల ఇతరులు కూడ దానిని గూర్చి దేవున్ని ప్రార్థిస్తారు మరియు తగిన సలహాలనిస్తారు.




మరొక విశ్వాసిపట్ల అనుచితంగా ప్రవర్తించడమే సమస్య అయితే, మత్తయి 18:15–16 చదివి ఏం చేయాలో చెప్పండి.

2. ఆడవారికి సలహాల నివ్వవల్సివచ్చినప్పుడు మగవారు, మగవారికి సలహాలనివ్వల్సివచ్చినప్పుడు ఆడవారు, జాగ్రత్తగా ఉండాలి. వారితో ఏకాంతంలోగాని తలుపులువేసి గదిలో కూర్చొనిగానీ మాట్లాడవద్దు. అందరూ చూసేలా బహిరంగ ప్రదేశంలో కూర్చుండి మాట్లాడాలి. మనంచేసే పనులలో ఇతరులు అపార్థం చేసుకోవడానికి ఏ మాత్రం ఆస్కారం ఇవ్వకూడదు. (1 థెస్సలోనిక 5:22)




3. సమస్య ఎవరిదో వారితోనే నేరుగా మాట్లాడండి. అంటే ఆ సమస్యవల్ల బాధపడిన వ్యక్తితో లేదా కుటుంబంతో లేదా విశ్వాసుల సమూహంతో మాట్లాడండి. హామాను వేస్తున్న ఎత్తుగడలను గూర్చి అతని ముందు మరియు అతడు మోసం చేస్తున్న రాజు ముందు మాట్లాడగలిగేదాక ఎస్తేరు అతనిమీద నేరారోపణ చేయలేదు. (ఎస్తేరు 5–7 అధ్యాయాలు)

**నేనూ నా భర్త తరచూ తీవ్రంగా వాదించుకొంటాం అతను చాలా మొండివాడు?**

**రేపు మనం దీన్ని అతనితోనే కూర్చుండి చర్చిద్దాం.**



4. ఎవరైనా తమ సమస్యను గూర్చి చెప్తున్నప్పుడు, జాగ్రత్తగా వినండి. దానికి మూలకారణమేమిటో తెలుసుకోవడానికి అవసరమైన ప్రశ్నలడగండి. మనం ఏదైనా సమస్యను సరియైన దృష్టిలో అర్థంచేసుకోవాలంటే ఏం చేయాలో యాకోబు 1:5లో చూడండి.

**సమస్య ఏమంటే నా భర్త పిల్లల జాగ్రత్త విషయాలలో నాకు సహాయపడడు.**

**అవును నేను చేయగలను! సమస్య ఏమంటే నీవు వారిని బహుగా చివాట్లు పెడుతూ వుంటావు. ఇతర పిల్లలవలె వారిని ఆడుకొననివ్వవు.**



ఎవరైనా తమ సమస్యలను మీతో పంచుకొన్నప్పుడు దానిని మీ మనసులోనే ఉంచుకొండి. ఇతరులకు ఆ విషయాలు చెప్పకండి. ఇతరులను గూర్చి మాట్లాడుకొనే అలవాటును గూర్చి దేవుడేమంటున్నాడో సామెతలు 11:13లో చూడండి.

**మీరు వ్యక్తిగతంగా నా సోదరునితో మాట్లాడినప్పుడు మీతో అతడు ఏం చెప్పాడు?**

**మనకు తమ వ్యక్తిగత విషయాలు ఎవరైనా చెప్పితే వాటిని ఇతరులకు చెప్పకూడదు.**

5. సమస్య యొక్క మూలకారణానికి దేవుని వాక్యాన్ని అన్వయించండి. మీరు విన్న ఫిర్యాదుల గురించి వెంటనే స్పందించకండి. సాధారణంగా ఫిర్యాదులన్ని అసలు సమస్య యొక్క బహిర్గత లక్షణాలు. ఆ సమస్యకు ముందు చికిత్స జరగాలి. దేవుని వాక్యం సహాయంతో తప్పు ఆలోచనా విధానాన్ని సరిదిద్దండి. "....ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు....సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి" కొలస్సి 3:16. అవిశ్వాసులు ఎవరి అబద్ధాలను విశ్వసిస్తారో 1 తిమోతి 4:1లో చూడండి.

**నా చెడ్డ అలవాటును అధిగమించలేకపోతున్నాను. అది చాలా బలంగా నాలో నాటుకొని పోయింది.**

**సాతాను నీకు అలా అబద్ధం చెప్పాడు. యేసు నందు నీకున్న విశ్వాసాన్ని వాడు బలహీనపర్చడానికి నీవు వీలు కల్పిస్తున్నావు. నీవు వయసు వచ్చిన వ్యక్తివి ఎలా ప్రవర్తించాలో నీవే నిర్ణయం చేసుకోవాలి.**



- ఒకవేళ ఇవన్ని మాట్లాడిన తర్వాత కూడ ఎవరైనా నమ్మకపోతే వారు పశ్చాత్తాపపడి క్రీస్తు ద్వారా దేవుని నుండి క్షమాపణ పొందడానికి వారికి సహాయం చేయండి.

- ఎవరికైనా విశ్వాసముండి కూడా తాము అనర్హులమన్న భావన ఉంటే, ఎఫెసి మొదటి అధ్యాయం చదవండి. దేవుని దృష్టిలో ఆ వ్యక్తి విలువ ఏమిటో, యేసులో అతనికి లేదా ఆమెకు దొరికే శాశ్వత బహుమానమేదో వివరించండి. వాటిని బట్టి దేవునికి కృతజ్ఞతలు చెల్లించమని చెప్పండి.
- ఎవరికైనా అభద్రతా భావం ఉండి, దేవుడు తనను ప్రేమించడం లేదేమో అన్న భయం ఉంటే, వారితో కలిసి రోమా 8వ అధ్యాయం చదవండి.
- ఒకవేళ ఎవరైనా తమకు దేవునికిమధ్య దూరముందనీ లేదా యేసయ్యకు తామంటే కోపముందనీ అనుకొంటే కొలస్సి 1–3 అధ్యాయాలలో దేవుని శక్తినీ మరియు అదృశ్య విషయాలను యేసు అతనికి ఎంత దగ్గరగా తీసుకొని వచ్చాడో చూపించండి.

6. సమస్యను సరిదిద్దడానికి తాము ఏం చేయాలో స్పష్టంగా చెప్పడానికి వారికి సహాయం చేయండి. మరియు దేవుని పరిశుద్ధాత్మ సహాయంతో తమ ప్రవర్తనను మార్చుకోవడానికి అంగీకరించేలా చేయండి.

**సరే! అలాగైతే, నన్ను క్షమించమని నా భార్యను అడగాలి. అలాగే నేను కూడ ఆమెను క్షమించాలి. దేవుడు చెప్పినట్టుగా ఆమెను ప్రేమించాలి.**

**అవును అది నిజం! మీ మధ్యనున్న సమస్యలను దేవుడు పూర్తిగా పరిష్కరించేదాక నేను అప్పుడప్పుడు వచ్చి వెళ్తుంటాను.**





7. మారడానికి ఇష్టపడే వారికి మాత్రమే సలహాలనివ్వండి. తమ ప్రవర్తనను మార్చుకోవడానికి ఇష్టపడని వారిని మరియు ఏ మార్పులేకుండా ఊరికే మిమ్మల్ని కలిసి మాట్లాడే వారిని కలవడం మానేయండి. కేవలం మీ దృష్టినాకర్షించడానికి మాట్లాడే వారితో సమయం వ్యర్థం చేయకండి. కొంతమంది తాము నష్టపోవడానికే ఇష్టపడతారు. మరికొంత మంది తమ గురించి మాత్రమే ఆలోచించుకొంటారు. అయితే "మీ ముత్యములను పందుల ముందు వేయకండి" అని యేసు అన్నాడు. (మత్తయి 7:6)

**2. మీ తోటిపనివారితో కలిసి వారమంతా చేయవల్సిన పనుల ప్రణాళిక సిద్ధపర్చుకొండి.**

పరిణితి చెందిన విశ్వాసులు ఆత్మీయ సలహాదారులుగా పనిచేయగలుగునట్లు పైన ఇవ్వబడిన సూచనలతో కార్యక్రమం సిద్ధం చేయండి. నడిపింపు, సలహాలు అవసరమైన వారిని దర్శించండి.

ఆరాధన సమయం కొరకు మీ తోటిపనివారితో కలిసి కార్యక్రమాన్ని రూపొందించుకొండి.

నాతాను దావీదుకు ఎలా ఉపదేశం చేశాడో, అతని ప్రవర్తనను ఎలా సరిదిద్దాడో, ఏవిధంగా సలహాలనిచ్చాడో 2 సమూయేలు 11–12 అధ్యాయాల ఆధారంగా వివరించండి. పైన పేర్కొనబడిన సూచనలకు వాక్యాధారాలను వివరించండి.

ఆత్మీయ సలహాలవల్ల ఇటీవలి కాలంలో మీరు పొందిన విజయాలను వివరించండి, లేదా వాటిని బట్టి దేవున్ని స్తుతించండి.

పిల్లలు తాము సిద్ధపర్చుకొన్న నాటికను పద్యాన్ని, ప్రశ్నలను ప్రదర్శించాలి.

అందరు కలిసి 1 కొరింథి 14:3 కంఠస్థం చేయండి.

ప్రభురాత్రి భోజనం పరిచయం చేయడానికి 1 కొరింథి 11:28–32లో ఇవ్వబడిన హెచ్చరికను క్లుప్తంగా వివరించండి.

ఇద్దరు లేదా ముగ్గురు కలిసి ఒక గుంపుగాచేరి ప్రార్థించండి, ప్రణాళికలు సిద్ధపర్చుకొండి. ఆత్మీయ సలహాలనివ్వండి, తీసుకొండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net